## తుఫాను బాధిత గ్రామాల పర్యటన



**చిన్నగంజాం,పెన్ పవర్, అక్టోబర్ 29**

మోంథు తుఫాను కారణంగా నష్టపోయిన పంట పొలాలు, వరద కాలువలు, దేబ్బతిన్న రహదారులను బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు బుధవారం పరిశీలించారు. చిన్నగంజాం మండలంలోని చింతగుంపల, గోనసపుడి, కడవకుదురు, సంతరావూరు గ్రామాలను వారు సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు.అధికారులు గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను సవివరంగా విన్నారు. తుఫాను కారణంగా పంటల నష్టం, దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ, కాలువల మరమ్మత్తు వంటి అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్ జె. ప్రభాకరరావు, మండల సర్వేయర్ లోకేష్, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కావూరు వద్ద వర్షపు నీటిలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన రూరల్ ఎస్సై అనిల్





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 29:**

చిలకలూరిపేట: మండల పరిధిలోని కావూరు గ్రామం సమీపంలో భారీ వర్షం కారణంగా రోడ్డుపై పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. దీంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న చిలకలూరిపేట రూరల్ ఎస్సై అనిల్, తక్షణమే తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డుపై పారుతున్న వర్షపు నీరు కారణంగా వాహనాలు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడటంతో, ఎటువంటి ప్రమాదం జరగకుండా మరియు ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఎస్సై అనిల్ మరియు ఆయన సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, వాహనాలను ఒక్కొక్కటిగా జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు పంపించారు. ఈ క్రమబద్ధీకరణ వల్ల వాహనాలన్నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగగలిగాయి.ఆపద సమయంలో వెంటనే స్పందించి, తమ విధులను సక్రమంగా నిర్వర్తించిన రూరల్ ఎస్సై అనిల్ మరియు సిబ్బందిపై స్థానికులు, వాహనదారులు ప్రశంసలు కురిపించారు.

## పునరావాస కేంద్రన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**చిన్నగంజాం,పెన్ పవర్,అక్టోబర్ 29**

మండలంలోని చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన మొందా తుఫాన్ నిర్వశీతుల పునరావాస కేంద్రన్ని బాపట్ల జిల్లా వైద్యాధికారి విజయమ్మ బుధవారం సందర్శించి వారి ఆరోగ్య వివరాలను అడిగి తేలుసుకున్నారు.ఇ సందర్భంగా పునరావాస కేంద్రంలోని బాలింతలు,మహిళలకు డాక్టర్ సాయి శ్రీ చరణ్,డాక్టర్ రత్న మన్మోహన్ ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు.ఇ కార్యక్రమంలో సూపర్వైజర్లు స్వర్ణలత. ఉల్దారాణి ,నర్ర మురళి 104 డిఇఓ .పొదిలి రాఘవ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలకు భోజన పంపిణీ

### ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాలపై తెలుగు యువత సేవా కార్యక్రమం



**వేటపాలెం,పెన్ పవర్ ,అక్టోబర్ 29**

వేటపాలెం మండలం జబ్బర్ కాలనీలోని లోతట్టు ప్రాంత ప్రజలకు చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆదేశాల మేరకు తెలుగు యువత అధ్యక్షుడు దోగుపర్తి బాలకృష్ణ భోజనాన్ని పంపిణీ చేశారు. ప్రజలు ఆందోళన చెందవద్దని, ఎమ్మెల్యే కొండయ్య ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు. అవసరమైతే అధికారులు తక్షణ సహాయం అందిస్తారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్ల

### కలెక్టర్ ఆదేశాలతో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్న ఆర్డీవో మధులత, మరియు మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు







**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 29**

ముంధా తుఫాన్ కారణంగా పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాలు నీటమునిగిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, ఆర్డీవో మధులత, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు నరసరావుపేట పట్టణంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను బుధవారం నాడు తెల్లవారుజాము నుండి స్వయంగా పర్యటించారు. లింగంగుంట కాలనీ, బాలయ్య నగర్, సత్తెనపల్లి రోడ్డు వాగు, బీసీ కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, స్టేడియం, వల్లపూచెరువు, గుంటూరు రోడ్, వంటి ప్రాంతాల్లో పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల భద్రత, అవసరమైన సహాయక చర్యలపై అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల నుండి నీటిని పంపించే పనులు వేగవంతం చేయాలని, అవసరమైతే అదనపు యంత్రాలు, మానవ వనరులు వినియోగించాలని సూచించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు మధ్యాహ్న భోజనం, మంచినీరు, నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ %--% ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకూడదు. సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలి అని అధికారులకు తెలిపారు. ఆర్డీవో మధులత, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు మార్గదర్శకత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది చురుకుగా పాల్గొని (జెసిబి)ల సహాయంతో యుద్ధ పాత ప్రతికంగా చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నాము అని మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు తెలియజేశారు. అంతేకాకుండా 24 గంటలు కోసం నిత్యవసర సేవలు కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన వెంటనే మమ్మల్ని సంప్రదించాలని కోరారు. జిల్లా కంట్రోల్ రూమ్: పల్నాడు జిల్లా కలెక్టరేట్: 08647-252999, మున్సిపల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లు: నరసరావుపేట: 08647-222001,నరసరావుపేట: 9949067438, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు ఈ నెంబర్లకి కాల్ చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మొంథా తుఫాన్ ప్రభావం రోడ్లపై భారీ వరద.

### వాహనదారుల ఇక్కట్లు. - నీట మునిగిన కాలనీలు.

### సముద్రాన్ని తలపిస్తున్న రహదారులు.





**బల్లికురవ పెన్ పవర్ అక్టోబర్ 29**

మొంథా తుఫాన్ తో స్థానిక బల్లికురవ మండల పరిధిలోని అంబడిపూడి ముక్తేశ్వరం తదితర గ్రామాలలో విపరీతమైన ప్రభావాన్ని చూపించింది. ముఖ్యంగా అంబడిపూడి గ్రామం నందు ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోవడం వలన గ్రామ నాయకులు మందలపు సుధాకర్ దద్దాల అంజయ్య చొరవతో జెసిబి సహాయంతో నీరుపారుదలకు కాలువలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మందలపు సుధాకర్, దద్దాల అంజయ్య మాట్లాడుతూ గ్రామంలోని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బాధ్యత వహిస్తున్నామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అభినందించారు.ఈ తుఫాన్ కారణంగా మండల పరిధిలోని పలుచోట్ల కురిసిన భారీ వర్షాలు, గాలివానలు వలన రవాణా వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశాయి.రోడ్లపై నీరు నిల్వ ఉండటం, చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వలన వాహనదారులు భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.దీంతో జనజీవనానికి అవస్థలు తప్పలేదు.పెనుగాలులు లేకపోవటం కొంతవరకు ఊరట ఇస్తే, ఈదురు గాలులతో చిన్నారులు, వృద్ధులు చలికి వణికిపోయారు. స్థానిక బల్లికురవ మండల తాసిల్దార్ రవి నాయక్ ఎంపీడీవో కుసుమకుమారి బల్లికురవ ఎస్ఐ నాగరాజు మండల పరిధిలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత వహించారు. వైద్య అధికారులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని తగు సలహాలు సూచనలు జారీ చేశారు.

# చిరు వ్యాపారులపై కూలిన చింతచెట్టు రోడ్డునపడ్డ మూడు కుటుంబాలు





**కారంపూడి**

తక్షణసాయంగా సరుకులు వంట సామాగ్రి అందజేత, అనంతరం వారికి స్థలాలు ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర టిడిపి నాయకుడు పంగులూరి అంజయ్య నిరాశ్రయులైన వారిలో నలుగురు అనాధ పిల్లలు ఉన్నట్లు గుర్తించి వారికి ప్రభుత్వం తరఫున వారి సమస్యని మాచర్ల శాసనసభ్యులు జులకంటి బ్రహ్మానందరెడ్డి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల, ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులుల దృష్టికి వారి సమస్యల తీసుకెళ్లి వారిని ఆదుకుంటామని వారుతెలిపారు పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ బొమ్మ సెంటర్లో తుపాన్ ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో తెల్లవారుజామున చిరు వ్యాపారుల సముదాయాలపై చింత చెట్టు పడటంతో ఒక ఇల్లు రెండు షెడ్లు కూలిపోవడంతో దాదాపుమూడు కుటుంబాలను రోడ్డున పడ్డాయి, ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి నాయకుడు పంగులూరి అంజయ్య. పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ. సీనియర్ నాయకుడు మస్తాన్ జానీ .మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాటంరెడ్డి నాగలక్ష్మి రెడ్డి కారంపూడి సర్పంచి. సరస్వతి భాయ్ బాలునాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దెబ్బతిన్న ఇళ్ళకి బదులుగా గ్రామ శివారులో స్థలాలు ఇచ్చి వారికి ఇల్లు కట్టించే విధంగా ప్రతిపాదనలు పంపుతున్నట్లు అలాగే వారిలో దాదాపు నలుగురు అనాధ పిల్లలు ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకునే విధంగా వారి సమస్యని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నరసరావుపేట పార్లమెంటు సభ్యులు శ్రీలావు శ్రీకృష్ణదేవరాయలు దృష్టికి తీసుకెళ్లి వారు సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు అనంతరం బాధితులను పరామర్శించి తక్షణ సాయం పదివేల రూపాయలు తో వారికి సరుకులు వంట సామాగ్రి అందజేశారు.. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## అన్నదాతకు ఆపన్న హస్తం అందించిన అరండల్‌పేట పోలీసులు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29**

ఆటోలో పోగొట్టుకున్న సుమారు రూ.40 వేల విలువైన పురుగుమందుల పెట్టెను సీసీ కెమెరాల సాయంతో గుర్తించి, 24 గంటల్లోనే యువ రైతుకు తిరిగి అందించిన అరండల్‌పేట సీఐ ఆరోగ్యరాజు మరియు సిబ్బంది ప్రశంసనీయం. గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ మార్గదర్శకత్వంలో ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నామని, ఇబ్బందులు ఎదురైనప్పుడు పోలీసులను ఆశ్రయిస్తే తప్పక సహాయం అందిస్తామని సీఐ ఆరోగ్యరాజు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా, దొనకొండ మండలం, తెల్లచెరువు గ్రామానికి చెందిన యువ రైతు పత్తి. ఆంజనేయులు లాలాపేటలోని ఒక పురుగుమందుల షాపులో మందులు కొనుగోలు చేసి, వేరే పని నిమిత్తం ఆటోలో బ్రాడిపేటకు వెళ్లారు. ఈ క్రమంలో, సుమారు రూ.40,000 విలువైన పురుగుమందుల పెట్టెను ఆటోలో మరచిపోయారు. ఆటో జాడ కనిపెట్టలేక నిస్సహాయుడైన బాధితుడు అరండల్‌పేట పోలీస్ వారిని ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, సీఐ శ్రీ ఆరోగ్యరాజు నేతృత్వంలో పోలీసులు తక్షణం చర్యలు చేపట్టి, సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా ఆటోను గుర్తించి, పోగొట్టుకున్న పెట్టెను యువ రైతుకు సురక్షితంగా అప్పగించారు. పోలీసుల సత్వర స్పందనకు హర్షం వ్యక్తం చేస్తూ, అరండల్ పేట పోలీస్ వారికి యువ రైతు కృతజ్ఞతలు తెలిపారు.

## నీట మునిగిన పంట పొలాలు సందర్శిన



**చిన్నగంజాం,పెన్ పవర్,అక్టోబర్ 29**

నీట మునిగిన వరి,వేరుశనగ పొలలంలో నీటిని బయటకు పంపాలనీ సత్వరమే ఎకరాకు 30 కేజీల యూరియా ,15 కేజీలు పొటాష్ పైపాటున వేయాలని చీరాల సబ్-డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న కుమారి అన్నారు. బుధవారం మండలంలోని కడవకుదురు, గోనసపుడి గ్రామాల్లో మొంథా తుఫాన్ కారణముగా వరదనీటికి మునిగిన వరి పొలాలను చీరాల సబ-డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రత్న కుమారి మరియు మండల వ్యవసాయధికారి చంద్రశేఖర్ సందర్శించి రైతులతో మాట్లాడారు. ఇ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ మండలములో 4600 ఎకరల వరి పంట, 100 ఎకరములు వేరుశనగ పంట నీట మునిగినట్టు అంచనా వేసినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా నీటిని బయటకు తీసివేయాలని రైతులకు సూచించారు.ఇ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్ల పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి.. కమిషనర్ పులి శ్రీనివాసులు..



**పెన్ పవర్, గుంటూరు, అక్టోబర్, 29.**

అక్షయ పాత్ర సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మిర్చియార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వలన అన్న క్యాంటీన్ల పరిసరాల పరిశుభ్రత పట్ల సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా లైట్లు, షింక్ లో నీరు వచ్చేలా ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

### రైతులకు న్యాయం చేస్తామని హామీ

**వేటపాలెం,పెన్ పవర్,అక్టోబర్ 29**

వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామ పరిధిలో వాద మరియు వారాటి ప్రాంతాల్లో వర్షాల కారణంగా పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. ఈ పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకు చీరాల శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య, అధికారి ప్రతినిధి మహేంద్రనాథ్‌తో కలిసి మునిగిన పొలాలను సందర్శించారు. రైతుల సమస్యలను విన్న ఎమ్మెల్యే కొండయ్య, నష్టపోయిన పంటలకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులతో చర్చించి, రైతులకు న్యాయం జరిగేలా చూడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్కో చైర్మన్ సజ్జా హేమలత, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, పిఏసిఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు గుత్తి రామాంజనేయులు, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పేరిసెట్ల బాలచంద్ర తదితర నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



